నవతెలంగాణ
మెదక్
మంగళవారం | 14 జనవరి 2025 | www.navatelangana.com

విభిన్న స్వరాల గొంతుక 'నవతెలంగాణ'

- 2025 కాలమాని ఆవిష్కరణలో ఎస్ఐ క్రిష్టారెడ్డి

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా నిలుస్తూ నిష్పక్షపాతంగా విభిన్న స్వరాల గొంతుకగా మండలంలో 'నవతెలంగాణ' దిన పత్రిక తన ప్రత్యేకతను చాటుతుందని ఎస్ఐ క్రిష్టారెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ యందు ఎస్ఐ క్రిష్టారెడ్డి సిబ్బందితో కలిసి నవతెలంగాణ 2025 కాలమాని ఆవిష్కరించారు. హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి,పోలీసులు సౌజన్య, సాయి క్రిష్ణ, అరుణ్ పాల్గొన్నారు.

హైనా దాడిలో గొర్రెలు మృత్యువాత

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని లద్నూరు గ్రామంలో హైనా దాడిలో 17 గొర్రెలు మృత్యువాత గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సందెబోయిన రామచంద్రం, తనకున్న గొర్రెలను మేపుకొచ్చి దొడ్లో తోలి ఇంటికి వెళ్లి సోమవారం ఉదయం వచ్చి చూసేసరికి గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గొర్రెలు మృతి చెందడంతో గొర్రెల కాపరికి రూ.2 లక్షల నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు తెలిపారు. హైనా దాడిలో దాడిలో గొర్రెలను కోల్పోయిన గొర్రెల కాపరిని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయాలని బీఆర్ఎస్ గజ్వేల్ నాయకులు మద్ది నరేందర్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు సంక్షేమ పథకాల అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయాలని అది చేసిన తర్వాతనే రైతు భరోసా అమలు చేయాలని కోరారు. కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి అందినట్లు అన్నారు. జిల్లా, మండల్ పరిషత్ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.

దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-బెజ్జంకి



మాజీ ఎంపీపీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని చీలాపూర్ పల్లి, వడ్డెర కాలని, చిన్నకోడూర్ మండలం అనంతసాగర్ వృద్ధాశ్రమంలో సుమారు 50 మంది వృద్ధులకు పండ్లు, దుప్పట్లను పంపిణీ చేసినట్లు సోమవారం ఏఎంసీ డైరెక్టర్ మచ్చ కుమార్ తెలిపారు. నాయకులు శానగొండ శరత్, జేరిపోతుల మధు, అమరాజు నవీన్, సంపంగి విజయ్ పాల్గొన్నారు.

26 నుంచి నూతన సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-నంగునూరు

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి నూతన సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుందని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు యం.డి ఇమ్రాన్ తెలిపారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ కానుక రైతు భరోసా కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం హర్షణీయమని తెలియజేశారు. గత ప్రభుత్వం 9 ఏండ్ల కాలంలో ఒక్కటి అంటే ఒక్కటి రేషన్ కార్డ్ ఇచ్చిన దాఖలాలు లేవని ఆరోపించారు. బీఆర్ఎస్ చెప్పింది కొండంత చేసింది గోరంత అని విమర్శించారు. ఈ సమావేశంలో బడె అశోక్, బదుగు సదానందం, బడె నవీన్, పోల్ రెడ్డి నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి చిత్రం ఆవిష్కరించిన రుస్తుం

నవతెలంగాణ-సిద్దిపేట



సంక్రాంతి చిత్రాన్ని ప్రముఖ చిత్రకారులు రుస్తుం సోమవారం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగలు సంస్కృతి, సంప్రదాయాల నిలయాలని, సమాజాలను కళావంతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఏ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనారుస్తుం, మహమ్మద్ సాధిక్, ఎండి రహీం, పాల్గొన్నారు.

బాధిత కుటుంబన్నీ పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

మండలంలోని మక్త మాసన్ పల్లి గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చిట్యాల స్వామి అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పలు అనారోగ్య సమస్యలు సంభవించి మృతి చెందడం పడటం పట్ల సానుభూతిని వ్యక్తం చేశారు. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని, మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామా పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్, ర్యాకల యాదగిరి, మజ్జు, పిట్ల యాదగిరి, కార్యకర్తలు, తదితరులున్నారు.

జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా నేతి వేణు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా సిద్దిపేటకు చెందిన నేతి వేణును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన గంప శ్రీనివాస్, ఐత రత్నకర్, తణుకు ఆంజనేయులు, జిల్లా నాయకులుకు ధన్యవాదాలు తెలిపారు.

తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

-ములుగు మండల మాజీ ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్

నవతెలంగాణ-ములుగు



పిల్లలు గాలిపటాలు ఎగిరే వేసేటప్పుడు తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ములుగు మండల మాజీ ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్ అన్నారు. అదేవిధంగా కేసీఆర్‌కి, అదేవిధంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, ములుగు మండల్ బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు మాజీ ఎంపీటీసీలకు మాజీ సర్పంచులకు బీఆర్ఎస్ ముఖ్య నాయకులకు మహిళలందరికీ పేరు పేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యలపై నిజాయితీగా పోరాడేది ఎర్రజెండానే..

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు
- సదాశివపేటలో ఎర్రజెండా బ్యానర్‌తో ప్రదర్శన





నవతెలంగాణ-సదాశివపేట

ప్రజా సమస్యలపై నిజాయితీగా పోరాడేది ఎర్రజెండా సీపీఐ(ఎం) మాత్రమే అని పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సదాశివపేట పట్టణంలో పార్టీ రాష్ట్ర 4వ మహాసభ జయప్రదం చేయాలని 100 మీటర్ల ఎర్ర జెండా బ్యానర్‌తో సోమవారం ప్రదర్శన చేపట్టారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ మీదుగా బసవేశ్వర విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేస్తున్నదన్నారు. పేదలకు విద్యా, వైద్యం ఉచితంగా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలక పార్టీలు ఎన్నికల సందర్భంగా ఎన్నో వాగ్దానాలు చేసి.. గద్దెనెక్కిన తర్వాత అన్ని మర్చిపోతున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలని అవలంభి స్తున్నదన్నారు. అంబానీ, అదాని లాంటి కార్పొరేట్లకు, ధనికులకు ఊడిగం చేస్తున్నదన్నారు. ప్రభుత్వంపై వస్తున్న సంతృప్తిని సైడ్ చేయడం కోసం మతోన్మాద ఎజెండాను అమలు చేస్తున్నదని మండిపడ్డారు. నిత్యవసర సరుకులు ధరలు రోజు రోజుకు పెద్దఎత్తున పెంచి సామాన్య ప్రజల పై భారాలు వేస్తున్నదన్నారు. రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలపై దాడి చేస్తున్నదన్నారు. వాటిని ప్రజలు ఐక్యంగా తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అండగా సీపీఐ(ఎం) ఎర్రజెండా ఉంటదన్నారు. పేదల భూములు గుంజు కొని పెద్దలకు అప్పచెబుతున్నారన్నారు. ధరణిలో పేదల అసైన్మెంట్ భూములకు నేటికీ అనేక గ్రామాలలో పట్టా పాస్ పుస్తకాలు రాలేదన్నారు. పేదలకు భూములు పంచింది ఇళ్ల స్థలాల కోసం పోరాడింది కమ్యూనిస్టుల ఎర్రజెండానే అన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నదన్నారు. అలాంటి పార్టీకి సంబంధించి రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్నాయని.. పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఏరియా కమిటీ సభ్యులు భూషణం, నర్సింలు, ఏషఋ, రమేష్ గౌడ్, ఎండి ఖయ్యూం, నాయకులు రాజు, సంజీవ్, అశోక్, శ్రీనివాస్, అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

కల్వకుంట్ల కుటుంబం జైలుకెళ్ళడం ఖాయం

నవతెలంగాణ-సిద్దిపేట



10 ఏండ్ల అధికారంలో ఉండి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ రాష్ట్ర ఖజానాను రూ.లక్షల కోట్లు దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం మొత్తం త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం వివిధ పథకాల పేరిట లక్షల కోట్ల ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడమే కాకుండా, వారి స్వలాభం కోసం వాడుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని , 10 ఏండ్లలో వెనక్కి వెళ్లిన అభివృద్ధిని తిరిగి తీసుకువస్తాడని అన్నారు. సిద్దిపేటలో ప్రభుత్వ భూమి 1340 సర్వే నంబర్ లో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, బీఆర్ఎస్ నాయకుడు కొండం సంపత్ రెడ్డి కబ్జాలు చేశారని అన్నారు. మీరు చేసిన అక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కబ్జా చేసిన భూములన్ని స్వాధీనం చేసుకుని త్వరలోనే మీరు కూడా జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరోసారి విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు, యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, సలీం, నజ్జు, రాకేష్, ఫయాజ్‌లుపాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలో సోమవారం జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సీసీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలను గ్రామ ప్రజలు కొమ్మూరి దృష్టికి తీసుకెళ్లడం తో త్వరలోనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు మంజె మల్లేశం,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సూర్ణ శ్రీకాంత్, ఉపా ధ్యక్షులు పొన్నబోయిన కరుణాకర్, మాజీ ఎంపిటిసి ఆరేళ్ల పాపయ్య, బుడిగ శ్రీనివాస్, కుందారపు సురేష్ రెడ్డి, పొన్నబోయిన ఎల్లయ్య, ఆరేళ్ల విద్యా సాగర్, కీసరి నరసింహులు, కొండాపురం మధు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులుపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములుపై అయ్యప్ప స్వాములు, వారి వెంట ఉన్న కొందరు గత డిసెంబర్ 23, 2024న దాడికి పాల్పడ్డారని.. వారిని వెంటనే అరెస్ట్ చేయాలని నారాయణ ఖేడ్ మండల వనరుల కేంద్రం వద్ద టీఎస్‌యూటీఎఫ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ యాదవ్‌లు మాట్లాడు తూ.. గత డిసెంబర్ 21న పాఠశాలలో పిల్లలను చదివించే క్రమంలో.. అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థుడిని కూడా పైకి లేచి చదవాలని చేయితో లేపుతుండగా మోకాలు తగిలిందన్నారు. ఈ అంశాన్ని అయ్యప్ప మాలలో ఉన్నవారికి ఆ విద్యార్థి చెప్పగా.. వారు రెండ్రోజుల అనంతరం మూకు మ్మడిగా 50 మంది వరకు పాఠశాలకు వచ్చి ప్రధానోపాధ్యా యుడితో ఆ విద్యార్థి కాళ్ళు మొక్కించారన్నారు. అంతేకా కుండా దాడి చేసి చొక్కా కూడా చింపేశారన్నారు. అందరి కాళ్ళు కూడా మొక్కలని ఒత్తిడి తెచ్చారని.. గురువు స్థానంలో ఉన్న వ్యక్తిని అవమానించడం అంటే ఆ స్వాములు ఈ సమాజానికి ఏమి సందేశం ఇస్తున్నారన్నారు. జై శ్రీరామ్ అని నినాదాలు చేస్తూ దాడి చేశారంటే వారు ఎవరు? ఎందుకు ఈ దాడి చేశారో సమాజం అర్థం చేసుకోగలుగు తుంద న్నారు. అన్ని మతాలకు నిలయం ప్రభుత్వ పాఠశాల లని.. అటువంటి స్థలాల్లో మతాల ప్రవేశం నిషేధించాలని, అకారణంగా ఉపాధ్యాయుల పై దాడి చేయకుండా కఠిన మైన చట్టం తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని టీఎస్‌యూటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ నిరసనలో నారాయణఖేడ్ డివిజన్ నాయకత్వం, ఉపాధ్యాయులు ఏసప్ప, నరసయ్య,హరిసింగ్, శ్రీరామ్ నాయక్, రాములు, శివకు మార్, అప్పారావు, విష్ణు,దేవదానం, పంచాక్షరి, శివా నాయక్, శంరావ్, రాములు ,రాజుదాస్, విజయపాల్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన

- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పలు మండలాల్లో రోడ్డు భద్రతాపై అవగాహన కార్యక్రమాలు





నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రాధాన్యత ఇస్తుందని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. సోమవారం ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి పాతూర్ మార్కెట్ వద్ద వాహనదారులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు. వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. అతి వేగం వినాశనాలకు దారితీస్తుందని రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకట్రామిరెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తొగుట: ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనల మేరకు వాహనాలు నడుపాలని తొగుట ప్రొబిషనర్ ఎస్ఐ అరుణ్ తెలిపారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సిబ్బందితో కలిసి తొగుట ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు, ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలు నడపవద్దని అన్నారు. వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటోడ్రైవర్, వాహనదారులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



సిద్దిపేటరూరల్: వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై అపూర్వ రెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బండ చర్లపల్లి గ్రామంలో రహదారి పైవాహనదారులకు గ్రామ ప్రజలకు యువకులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. గ్రామస్తులు రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసుకుని వెళ్లాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని త్రిబుల్ రైడింగ్ చేయవద్దని మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

నంగునూరు: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పురస్కరించుకుని సోమవారం రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్ సిబ్బందితో కలిసి నంగునూరు మండలం నర్మెట గ్రామంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. యువకులు, ప్రజలను ఉద్దేశించి ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి మాట్లాడారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని వివరించారు.







వర్గల్: జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు గౌరవరం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని నగరంతాండ, గౌరారం బస్ స్టాప్ వద్ద యువకులకు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరవరం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ..వాహనదారులందరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, వాహనదారులు తమ వాహన సంబంధిత ఖచ్చితమైన పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక : రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరిస్తూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాలకు సంబంధించిన అన్ని రకాల ధ్రువపత్రాలను తమ వద్దే కలిగి ఉండాలని ఎస్ఐ గంగరాజు స్పష్టం చేశారు."రోడ్డు భద్రత నియమాల వారోత్సవాలు"లో భాగంగా సోమవారం దుబ్బాక బస్టాండ్‌లో ఆర్టీసీ డ్రైవర్లు,ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఆయన వెంట ప్రొఫెషనల్ ఎస్ఐ కీర్తి రాజు, కానిస్టేబుళ్ల రాంజీ, గణేష్ పలువురున్నారు.

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సమంజసం

- ఫిబ్రవరి 7 న చలో హైదరాబాద్



నవతెలంగాణ -నంగునూరు

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సమంజసమైన విషయమని, అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు పరచి ఏబీసీడీ వర్గీకరణ పూర్తి చేయాలని ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు రంగధాం భాను, సీనియర్ నాయకులు ఆరెపల్లి రాజయ్యలు డిమాండ్ చేశారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జరిగితేనే మాదిగల బతుకులు బాగుపడుతాయని ఆశా భావం వ్యక్తం చేశారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసమై మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నంగునూరు ఎస్సీ కాలనీ నుండి పురవీధుల గుండా అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన సభ సమావేశం వరకు డప్పు చప్పులతో ర్యాలీ చేపట్టారు. అంతకు ముందు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డప్పు కళాకారులచే ఆట పాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఒక డప్పుతో లక్ష డప్పులతో వేయి గొంతుకల నినాదంతో హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమానికి తరలివెల్దామని తెలిపారు. సిద్దిపేట జిల్లా వేదికగా మాదిగ మహాసభను ఈ నెల 20న అలాగే ఫిబ్రవరి 7 న హైదరాబాద్ వేదికగా మహాసభలు జరుగుతాయని చెప్పారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే మహాసభకు మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతారని మాదిగ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకయ్య, కందికంట్ల రాజు, నర్సింగరావు, రాజమౌళి, రాజు, శంకర్ పాల్గొన్నారు.

నేటి నుంచి బయ్యన్నగుండ్ల జాతర

- అనాజీపూర్‌లో ఎడ్ల బండ్లు, బోనాల సందడి
- సంక్రాంతి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ -రాయపోల్

పురాతన కాలం నుంచి వస్తున్న సంక్రాంతి జాతరకు రాయపోల్ మండలం అనాజీపూర్‌లో ఏర్పాట్లు పూర్తి చేశామని పురోహితుడు నారాయణ స్వామి తెలిపారు. పండుగను పురస్కరించుకొని గ్రామంలో రెండు రోజులు ఉత్సవాలు జరుగుతాయి. ఇందులో భాగంగా రెండు రోజుల పాటు జాతర నిర్వహించి బోనాలు తీయడం పురాతన కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్నది. మంతూర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న భయ్యన్నగుండ్ల వద్ద ఉన్న అన్ని ఆలయాలను ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా ఉత్సవాలు నిర్వహించేందుకు ముస్తాబు చేశారు. ఉత్సవాల్లో సంక్రాంతి రోజైన మంగళవారం బయ్యన్నగుండ్ల వద్ద జాతర జరుగుతుంది. సాయంత్రం ఎడ్ల బండ్లను ఊరేగింపుతో ఆలయాల చుట్టూ ప్రదక్షిణ నిర్వహిస్తారు. బుదవారం కనుమ పండుగ రోజు గ్రామ సమీపంలోని దుర్గామాత ఆలయం వద్ద జాతర జరుగుతుంది. రాత్రి మహిళలు పెద్ద ఎత్తున బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామంలోని ఆయా ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బంధువుల రాకతో గ్రామంలో జన సందోహంగా మారనుంది.

రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కాంగ్రెస్

- హామీలను అమలు చేయడంలో విఫలం
- మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్



నవతెలంగాణ-రాయపోల్

రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఎన్నికల హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలోఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ పాలనలోనే పేదలకు సంక్షేమ ఫలాలు దక్కాయన్నారు. సీఎం మాత్రం రైతులను అరిగోస పెడుతున్నారు. యాసంగి సాగు కోసం మల్లన్న సాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టుల ద్వారా కాలువల్లో పూడిక తీసి చెరువులు నింపి రైతులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. తనకు రాజకీయ జన్మనిచ్చిన దుబ్బాక నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పీటీసీ లింగయపల్లి యాదగిరి, రాష్ట్ర యువజన విభాగం నాయకులు హనుమాండ్ల రాజిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌తో ధర్మారంలో పండుగ వాతావరణం

- క్రికెట్ గవర్నమెంట్ ప్రారంభించిన తోట కమలాకర్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి

మండలంలోని ధర్మారం గ్రామంలో ధర్మారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేశారు. డిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించడానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సంక్రాంతి పండుగను గ్రామస్తులంతా ఆనందో త్సవాల మధ్య జరుపుకోవడానికి డీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఎంతగానో దోహదపడు తుంద న్నారు.గ్రామాల్లో కొందరు యువకులు రాజకీయ పార్టీలకు అతీతంగా యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికే కాకుండా గ్రామస్తులను ఏకం చేయడానికి ఉపయోగపడ తాయన్నారు. క్రికెట్‌లో యువతను ప్రోత్సహించేందుకు తనవంతుగా క్రికెట్ కిట్టును అందించి జిల్లా రాష్ట్రస్థాయిలో ఆడాలని సూచించారు. వయస్సుతో సంబంధం లేకుండా సీనియర్స్ నుండి జూనియర్స్ వరకు కలిసి జట్లుగా ఏర్పడి క్రికెట్ ఆటలు ఆడుతుంటే చప్పట్లతో క్రీడా ప్రాంగణం మారుమోగింది.



పార్టీ మండలాధ్యక్షుడు జన్మదిన వేడుకలో సాగర్ శెట్కార్

నవతెలంగాణ-మనూర్

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సుభాష్ పాటిల్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరిపారు. ఈ వేడుకలో యువ కాంగ్రెస్ నాయకులు సాగర్ శెట్కార్ పాల్గొని.. కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరావ్ శెట్కార్ యువ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రజల గొంతుక నవతెలంగాణ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ప్రజా గొంతుక నవతెలంగాణ దినపత్రిక అని.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్నదని కాంగ్రెస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, యువనేత సాగర్ షెట్కార్ అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని శివరావు సెట్కార్ ఘాట్ వద్ద నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ప్రజల గొంతుక నవతెలంగాణ దినపత్రికని అని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల గొంతుకై.. వారి సమస్యలను నిత్యం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నదన్నారు. ఈ నూతన సంవత్సరంలో కూడా ఇలాగే ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు శివకుమార్ పాటిల్, నవతెలంగాణ జహీరాబాద్ ఏడీవీటీ ఇన్చార్జి శ్రీనివాస్, నారాయణఖేడ్ విలేకరులు అరుణ్, సిద్ధిరాములు, సంగ్రామ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



శివరావు షెట్కర్ వర్ధంతి సభలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని కరస్‌గుత్తి రోడ్‌లో గల శివరావు షెట్కర్ ఘాట్ వద్ద సోమవారం స్వతంత్ర సమరయోధులు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే శివరావు షెట్కర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వారి ఆశయ సాధన కోసం కార్యకర్తలు అందరూ కలిసి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, నగేష్ కుమార్ షెట్కర్, రాకేశ్ శెట్కర్, సాగర్ షెట్కర్, శ్రీనివాస్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభిమానులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..



లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడి జయంతి వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట

ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా సోమవారం జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందోల్ మండల పరిధిలోని దానంపల్లిలోని మదనానంద అనాథ ఆశ్రమంలో అనాథలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ ఆకుల. రాంబాబు, జోన్ ఛైర్మెన్ తోట్ల రామకృష్ణ, జోగిపేట క్లబ్ సెక్రెటరీ జిఆర్.మధుసూదన్ రెడ్డి, కోశాధికారి గడ్డమీది సంతోష్, సభ్యులు ఎం. మల్లేష్ లు పాల్గొన్నారు.



సంబురంగా భోగి పండుగ

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సంక్రాంతి పండుగ సంబరాలు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో సోమవారం భోగి వేడుకలతో అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. పిల్లలు, పెద్దలు, మహిళలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండుగ సంక్రాంతి. ఈ సందర్భంగా వివిధ రంగురంగుల గాలిపటాలను ఎగరవేసేందుకు పిల్లలు ఆసక్తి కనబరిచారు. చిన్నారులు షణ్ముఖ్, రెహాన్ష్, రాహుల్, సూరి గాలిపటాలు ఎగురవేస్తూ కేరింతలు కొడుతూ సంబరపడ్డారు.



జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో కొండాపూర్(ఏ) జట్టు విజయం

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పెద్దగోపులారం గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్లో కొండాపూర్-ఏ జట్టు విజేతగా నిలిచిందని మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువనాయకులు మునిపల్లి ప్రమోద్ కుమార్ తెలిపారు. మండలంలోని పెద్దగోపులారంలో జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు నూతన స్నేహ బంధం ఏర్పడుతుందన్నారు. జిల్లా స్థాయి టోర్నమెంట్లో విజేతగా నిలిచిన (కొండాపూర్-ఏ) జట్టుకు రూ.20వేలు నగదు బహుమతిని స్పాన్సర్‌గా అందించగా, జిల్లా స్థాయి టోర్నమెంట్లో ద్వితీయ స్థానం సాధించిన (కొండాపూర్- బీ) జట్టుకు గోపులారం గ్రామానికి చెందిన డిజే చిన్న నగదు బహుమతి రూ.10వేలను స్పాన్సర్‌గా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పీఈటీలు ఆయా గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని మల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 బ్యాచ్ పదో తరగతికి చెందిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు ర్.నర్సింలు, ఏ.కృష్ణయ్య, మహమ్మద్,షరీఫ్, విజయ్ కుమార్, సరోజ,పర్వీక్ సుల్తాన్, సంపూర్ణ సుహాసిని, ప్రసాదీని హాజర య్యారు. విద్యార్థులుసుమారు 35 మంది విద్యార్థులు హాజరయ్యారు. బాలమణి, మనోహర్ వ్యాఖ్యానం చేయగా.. పూర్తి కార్యక్రమాన్ని విశ్రాంత భాషోపాధ్యాయులు మహ్మద్ షరీఫ్ సమన్వయం చేశారు. ముందుగా విద్యల పరిచయం, తదుపరి ఉపాధ్యాయుల ఆశీపూర్వక ఉపన్యాసాలు కొనసాగాయి. అనంతరం రుచికరమైన భోజనాలు చేయడం జరిగింది. తదుపరి ఉపాధ్యాయుల ఉపన్యాసాలు ఇచ్చారు. అనంతరం మెమెంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమం మధ్యలో జాండియా ఆడి, ఆనందంగా గడపడం జరిగింది.

మోతీమాత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి



- ఎంపీ సురేష్ షెట్కర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవతెలంగాణ-జహీరాబాద్

గిరిజన ఆరాధ్య దైవమైన మోతీ మాత ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండి.. అన్ని వర్గాలకు సంక్షేమం జరగాలని ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావులు అన్నారు. మరిగమ్మ మోతీ మాతాను సోమవారం వారు వేర్వేరుగా దర్శించుకున్నారు. వారితోపాటు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, బీఆర్ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శాసనసభ్యులు చింతా ప్రభాకర్, డీసీఎంఎస్ ఛైర్మెన్ శివకుమార్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు జాతర వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని జాతర నిర్వాహకులు, కార్యవర్గం, ఆలయ కమిటీ అధ్యక్షులు కెషు సింగ్ రాథోడ్, గౌరవ అధ్యక్షులు కిషన్ పవార్, అసోసియేట్ అధ్యక్షులు శంకర్ నాయక్, బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ గోపాల్, ఉపాధ్యక్షులు నారాయణ జాదవ్ తదితరులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. మోతీమాత జాతరలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. సంగారెడ్డి జిల్లాతో పాటు



మహారాష్ట్ర, కర్ణాటక నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలి వస్తుంటారన్నారు. బీఆర్ఎస్ హయాంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, తాగునీటి వసతి, రహదారి, విద్యుత్ సౌకర్యాలు కల్పించినట్టు చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి.. గిరిజ నులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. గతంలో కేసీఆర్ 10 శాతం రిజర్వేషన్‌తో విద్యా ఉద్యోగాల్లో గిరిజనులకు అవకాశం ఇచ్చారని..తాండాలను గ్రామపంచా యతీలుగా చేసి తాగునీటి వసతులు కల్పించారన్నారు. కాంగ్రెస్ పార్టీ గిరిజన బంధు రూ.12 లక్షలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని.. గిరిజనులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలన్నారు. గిరిజన విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసిందని మండి పడ్డారు. గతంలో బీఆర్ఎస్ ఇచ్చిన విధంగా ఓవర్సీస్ స్కాల ర్షిప్‌ను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మెన్‌లు గుండప్ప, రామకృష్ణ రెడ్డి, మాజీ ఆత్మ ఛైర్మెన్ విజయ్ కుమార్, మొగుడంపల్లి మండలాధ్యక్షులు సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ మండలాధ్యక్షులునారాయణ, ఝరాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం,కోహిర్ మండలాధ్యక్షులు నర్సి ంలు, ప్యాక్స్ ఛైర్మెన్ మచ్చెందర్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు డా.ఉజ్వల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- నీలం మధు ముదిరాజ్
- వారి అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా
- ఇస్నాపూర్ మత్స్యకారులతో భేటీ
- మంత్రి కొండా సురేఖకు లేఖ

నవతెలంగాణ-పటాన్‌చెరు



మత్స్యకారుల సంక్షేమానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండలంలోని ఇస్నాపూర్ మత్స్యకారులతో సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గత కొన్నేండ్లుగా మత్స్యశాఖలో సభ్యత్వం, కాలుష్యం వలన జీవనోపాధి సమస్యపై చర్చించారు. ఈ విషయంపై నీలం స్పందిస్తూ.. కొంత కాలం ముందే ఈ సమస్యపై తాను డీఫ్ఓ, పీసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అధికారులు పరిష్కార చర్యల దిశగా అడుగులేస్తున్నారన్నారు.ఇస్నాపూర్‌లో నూతన సంఘం ఏర్పాటుకు సహకరించడం జరిగిందని గుర్తుచేశారు. పాశమైలారం పారిశ్రామిక వాడలో వెలువ డుతున్న కాలుష్యం కారణంగా ఇస్నాపూర్, చిట్కుల్ ప్రాంతంలో చెరువులు విషపూరితంగా మారాయని నీలం మధు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థ జలాలు చెరువులో కలవడం వల్ల ఇప్పటికే ఈ ప్రాంతంలో చాలా చెరువులలో చేపల పెంపకం చేయలేకపోతున్నారన్నారు. కొన్ని చెరువుల్లో చేప పిల్లలు మృత్యువాత పడుతున్నాయన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, సంబంధిత మంత్రి కొండా సురేఖకి లేఖ ఇద్దామన్నారు. ఏ ఏ పరిశ్రమల ద్వారా చెరువులకు నష్టం జరుగుతుందన్న విషయాన్ని నిగ్గు తేల్చేందుకుగాను పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రికి సంక్రాంతి తర్వాత విన్నవిదామన్నారు. దానికి తోడు కొన్ని చెరువుల్లో కాలుష్యం వల్ల చేపల పెంపకనికి అనువుగా లేకపోవడంతో ఇక్కడ మత్స్యకార సభ్యులకు సొసైటీలో సభ్యత్వం కల్పించే విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. దాంతో ఇక్కడ మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాల్లో అర్హత సాధించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాశమైలారం పారిశ్రామికవాడలో నెలకొన్న ఈ పరిస్థితుల నేపథ్యంలో ఇక్కడి మత్స్యకారులను ప్రత్యేకంగా గుర్తించి జిల్లా మత్స్యకార సహకార సంఘంలో సభ్యులుగా చేర్చుకోవాలని గతంలోనే తీర్మానించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని నాయకుల సహకారంతో ఈ విషయంలో ఇప్పటికే ముందడుగు వేశామని వివరించారు. త్వరలో చెరువుల కాలుష్యానికి సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సహకారంతో పూర్తి సర్వే నిర్వహించి విష జలాలను విడుదల చేస్తూ చెరువుల కాలుష్యం, జీవనోపాధి లేకపోవ డానికి, చేపల మృతికి కారణ మవుతున్న పరిశ్రమలను గుర్తించి వాటి ద్వారా మత్స్యకారులకు ప్రతి సంవత్సరం నష్టపరిహారాన్ని అందించే విధంగా పీసీబీ సిఫార్సుకు కృషి చేస్తామన్నారు. చేపల పెంపకానికి అనువు కానీ చెరువుల ప్రాంతాలలోని మత్స్యకారులను ప్రత్యేకంగా గుర్తించి ప్రభు త్వం నుంచి రావాల్సిన అన్ని పథకాలకు వారిని అర్హులు చేసే విధంగా నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామ న్నారు. అందరి సహకారంతో నియోజకవర్గంలో మత్స్యకా రుల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నీలం మధు స్పష్టం చేశారు. మత్స్యకారుల సభ్యత్వ, జీవనోపాధి విషయంలో సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు మన్నే రాఘ వేందర్, పెంటయ్య, నర్సింలు, వెంకటేశ్, గోపాల్, రవి, మల్లే ష్, మనోహర్, శ్రీనివాస్, మల్లేశం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



శివ్వంపేటలో డప్పు శిక్షణా శిబిరం

నవతెలంగాణ-చౌటకూర్

ప్రజానాట్యమండలి మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని శివ్వంపేట గ్రామంలో సోమవారం డప్పు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణను ఉద్దేశించి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగభూషణం మాట్లాడుతూ.. ఈ నెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగబోయే సీపీఐ(ఎం) రాష్ట్ర నాల్గో మహాసభల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. కాగా అంతరించిపోతున్న ప్రాచీన కళలను బతికించుకోవాలని, వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న వృత్తి కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను కళాకారులకు వర్తింపచేయాలన్నారు. అర్హులైన కళకారులకు పెన్షన్ మంజూరు చేయాలని, ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు పి.ఆంజనేయులు, మండలాధ్యక్ష కార్యదర్శులు బి.లక్ష్మణ్ బి.సత్య నారాయణ, మండల కమిటీ సభ్యులు బీరప్ప,బి.శ్రీను,బి.మల్లేష్ ఎం.పాండు, ఏ.నవీన్, దేవయ్య,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

అనుదినం ప్రజా పక్షం.. నవతెలంగాణ

- ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి
- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



అనుదినం ప్రజా పక్షమై నవతెలంగాణ దినపత్రిక ముందుకు సాగుతున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నవతెలంగాణ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే నివాసం వద్ద సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ప్రజా సమస్యలు ఎక్కడుంటే అక్కడ నవతెలంగాణ ఉంటుందని.. సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తున్నద న్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జహీరాబాద్ ఏడీవీటీ ఇంచార్జ్ శ్రీనివాస్, నారాయణఖేడ్ నవతెలంగాణ విలేకరులు అరుణ్, సిద్ధి రాములు, సంగ్రామ్, ప్రవీణ్,సంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులుదిగంబర్‌రెడ్డి,సంగారెడ్డి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శివరావు షెట్కార్ అడుగుజాడల్లో నడుద్దాం

- కార్యకర్తల కష్టసుఖాల్లో అండగా ఉంటాం
- ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



శివరావు షెట్కార్ అడుగుజాడల్లో నడుద్దామని.. కార్యకర్తల కష్టసుఖాల్లో తాము ఉంటామని ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ అన్నారు. ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ తండ్రి కీర్తిశేషులు శివరావు షెట్కార్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి సోమవారం సర్వధర్మ సమ్మేళనం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ సర్వతో ముఖాభివృద్ధికి మాజీ ఎమ్మెల్యేలు అప్పారావు షెట్కార్, శివరావు షెట్కార్, కిష్టారెడ్డి కృషి చేశారన్నారు. వారి అడుగుజాడల్లో కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా నడవాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటామని భరోసా నిచ్చారు. శివరావు షెట్కార్ దేశ స్వాతంత్ర్యం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడినట్టు గుర్తు చేశారన్నారు. ముగ్గురి నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత సాధుసంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహారాజ్, కర్ణాటకలోని బాల్కీ హీరేమఠం పీఠాధిపతి మహాలింగ పట్ట దేవరు, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్, సంగీత జిత్తు షెట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, టీపీసీసీ సభ్యులు కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి జీవితమే త్యాగం

నవతెలంగాణ-జహీరాబాద్



మహిళా సంక్షేమానికి సావిత్రిబాయిపూలే తన జీవితాన్నే త్యాగం చేసిందని స్థానిక స్టడీ సర్కిల్ అధ్యక్షులు డి.శ్రీనివాసు, ప్రముఖ వైద్యులు డాక్టర్ సీతారామరాజు అన్నారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్ర మాన్ని స్థానిక అంబేద్కర్ భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సావిత్రి బాయి పూలే మహిళల కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ వృత్తిలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయుణులకు, నూతన ఉపాధ్యాయుణులకు, ఉద్యోగినులకు సన్మానించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు డి.శ్రీనివాస్, డిగ్రీ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, బుదేరా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రిటైర్డ్ గజిటెడ్ హెడ్ మాస్టర్, పుష్పమ్మ, అసద్ గంజ్ గజిటెడ్ హెడ్ మాస్టర్ తులజాబాయి, అంబేద్కర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు మొగులయ్య గౌతం, కవి గాయకులు మరియు స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు రాంచందర్ బీం వంశీ, స్టడీ సర్కిల్ నాయకులు నరయ్య,బిచ్చయ్య,మాదినంఅంజయ్యతదితరులు పాల్గొన్నారు.

ముగ్గులకు సంస్కృతీ సాంప్రదాయాల్లో ఎంతో విశిష్టత

నవతెలంగాణ-పటాన్‌చెరు



ముగ్గులకు హిందూ సంస్కృతీ సాంప్రదాయాల్లో ఎంతో విశిష్టత ఉందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని ముత్తంగి సాయి ప్రియాకాలనీలో సీనియర్ నాయకులు ఆబేద్, మేరాజ్ ఖాన్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళా విజేతలకు బహుమతులు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి పర్వది నం పురస్కరించుకొని మహిళల కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పండగ విశిష్టతను ప్రతిబింబించేలా ముగ్గులు వేయడం పట్ల మహిళలకు ప్రత్యేక కృతజతలు తెలిపారు. పోటీల్లో పాల్గొన్న 126 మంది మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ ఆత్మ కమిటీ ఛైర్మెన్ కుమార్ గౌడ్, రామకృష్ణ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ఖిజర్ యఫై కృషి



నవతెలంగాణ-జహీరాబాద్

మహిళా సాధికారతకు, సమానత్వం కోసం ఖిజర్ యఫై ఎల్లవేళలా కృషి చేస్తున్నారని.. ఖిజర్ యఫై గోల్డ్‌కప్.3 క్రికెట్ టౌర్నమెంట్‌లో భాగంగా మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించడమే అందుకు నిదర్శమని న్యాల్కల్ మండల మాజీ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, ప్రముఖ లోటస్ వైద్యశాల మహిళా వైద్య నిపుణురాలు డాక్టర్ మానసా రెడ్డిలు అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని ఖిజర్ యఫై గోల్డ్‌కప్.3 క్రికెట్ టౌర్నమెంట్‌లో భాగంగా సోమవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మంచి ప్రదర్శన కనబర్చిన నవణీత అల్లిపూర్ మొదటి బహుమతి సాధించగా, రెండో బహుమతిని లలిత అల్లిపూర్, తృతీయ బహుమతిని సింధు హౌజింగ్ బోర్డుకాలనికి వరించింది. ప్రథమ విజేతకు రూ.8 వేల విలువగల బహుమతిని ఇవ్వగా, రెండో విజేతకు రూ.5వేల విలువగల బహుమతిని ప్రదానం చేశారు. తృతీయ బహుమతిగా రూ.2500 విలువగల బహుమతులను డాక్టర్ మానస రెడ్డి, జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పద్మ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించి పురుషులకు ధీటుగా నిలవలనే ఉద్దేశంతో ఖిజర్ యఫై ముగ్గుల పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో వారు మరిన్ని వేదికల ద్వారా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ముగ్గుల పోటీలు ఆర్గనైజర్ జ్యోతి పండల్, పి మంజుల, మహిళ జాగృతి అధ్యక్షురాలు అనుషమ్మ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో న్యాయవాది అనూష, రేఖ, గాయని సంధ్య పటేల్, పి మంజుల, గాయత్రి, సింధు, లలిత, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



బడుగుల గొంతుక నవతెలంగాణ



- నిస్వార్థంగా వార్తలు రాసి ప్రజల కోసం పనిచేస్తుంది
- ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా నిస్వార్థంగా వార్తలు రాసి ప్రజల సంక్షేమం కోసం పాటుపడే పత్రిక నవతెలంగాణ అని ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నవతెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండలంలోని దండుపల్లి వద్ద ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజల కోసం వారి సమస్యలను రాస్తూ అధికారులను సన్నద్ధం చేస్తూ సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే పత్రిక నవతెలంగాణ అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటుందన్నారు. నవతెలంగాణ పత్రిక ఎప్పటికప్పుడు నిష్పక్షపాతంగా నిజాయితీగా నిర్భయంగా సమస్యల పట్ల అవగాహనతో అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. కార్మికుల కోసం వారి సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొక్కొండ దీపక్‌రెడ్డి, నాగులపల్లి మాజీ సర్పంచ్ కావేరిగారి భగవాన్‌రెడ్డి, శ్రీహరిగౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మెదక్
మంగళవారం | 14 జనవరి 2025 | www.navatelangana.com

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

నవతెలంగాణ-కౌడిపల్లి



క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని స్తాయని మాజీ సర్పంచ్ వనజ శ్యాంసుందర్, నాయి కోటి లింగం పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని భుజరంపేట, వెంకటాపూర్ పంచాయతీలోని క్రికెట్ మ్యాచ్‌ను గ్రామ పెద్దలు ప్రారంభించారు. సంక్రాంతి సెలవుల్లో గ్రామంలోని యువకులు విద్యార్థులు బీపీఎల్ సీజన్ 2 క్రికెట్ మ్యాచ్‌ని నాలుగు టీంలతో ప్రారంభించారు. ప్రథమ ద్వితీయ బహుమతులతో పాటు నగదు ఇస్తామని ఆర్గనైజర్లు, కెప్టెన్, గోపాల్, మైపాల్, మహేష్, వెంకటేశం, తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజు రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కే వెంకటాపూర్ సర్పంచ్ పోటీలో పలువురు ఆశావాహులు

- నువ్వా నేనా అనే విధంగా రసవత్తరంగా పోటీ ఉండే అవకాశాలు

నవతెలంగాణ-నిజాంపేట



స్థానిక సంస్థల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని సమాచారం బీసీల కులగనన పూర్తయ్యే వరకు సర్పంచ్‌ల ఎన్నికలు జరగవని గతంలో పలువురు పేర్కొన్నారు. అదే మాదిరిగా ప్రభుత్వం కూడా అడుగులు ముందుకు వేస్తుందని చెప్పొచ్చు. ఫిబ్రవరిలో ఎన్నికలు జరగడం తథ్యమని ఎందుకంటే మార్చిలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్నందున ప్రభుత్వము ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో ఈసారి సర్పంచ్ ఎన్నికలు నువ్వా నేనా అనే విధంగా పోటాపోటీగా జరుగుతాయని గ్రామస్తులు పలువురు చర్చించుకుంటున్నారు. గత ఎన్నికలలో యువకుడు కాశ బోయిన అనిల్ కుమార్ సర్పంచ్‌గా గెలిచి గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని గ్రామస్తులు పలువురు పేర్కొన్నారు. ప్రతి గల్లీలో సీసీ రోడ్లు వేయడం జరిగిందని, మంచినీటి సమస్య తీర్చడం, లంబాడి తండాకు రూ.90 లక్షల తో బీటీ రోడ్డు వేయించడం, బోర్లు వేయించి నీటి ఎద్దడి తీర్చడం, ముదిరాజ్ కమ్యూనిటీ భవనాన్ని కట్టించడం జరిగిందని తెలిపారు. బంజారాలకు వారి ఆరాధ్య దైవం సేవాలాల్ గుడికి ఆర్థిక సహాయం అందించి గుడి నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం రోడ్డుకిరువైపులా మొక్కలను నాటించి మండలంలోని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దానని ఇంకా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే ఇంకొకసారి సర్పంచ్‌గా అవకాశం కల్పించినట్లయితే ఇంకా అభివృద్ధి చేస్తానని అనిల్ తెలిపారు. రిజర్వేషన్లలో జనరల్ వచ్చినట్లయితే ముత్యాల సత్యనారాయణ రెడ్డి పోటీలో ఉంటాడని గతంలో ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికై గ్రామ అభివృద్ధికి పాటుపడడం జరిగిందని తెలుగుదేశం ప్రభుత్వ హయంలో మైనంపల్లి హనుమంతరావుకు సత్యనారాయణ రెడ్డికి మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని ఆయన సన్నిహిత వర్గాలు తెలిపారు. సత్యనారాయణ రెడ్డిని సర్పంచ్‌గా ఎన్నుకున్నట్లయితే అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఉన్నందున అభివృద్ధి చేసుకోవడానికి సులభంగా ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. ముత్యాల మధుసూదన్ రెడ్డి కూడా సర్పంచ్ పదవిపై ఆశలు పెంచుకున్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహాయ సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి కూడా పోటీలో ఉంటాడని గ్రామస్తులు తెలిపారు గతంలో సర్పంచ్‌గా పనిచేసి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కట్టించడం జరిగిందని, ఒకసారి తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని ధర్మారెడ్డి తెలిపారు. ఏదిఏమైనప్పటికి కే. వెంకటాపూర్ సర్పంచి ఎన్నికలు నువ్వా నేనా అనే విధంగా చాలా రసవత్తరంగానే జరుగుతాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకుడు

నవతెలంగాణ-కౌడిపల్లి




కౌడిపల్లి మండలం బుజరంపేట గ్రామానికి చెందిన ఓ యువకుడు ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. బుజరంపేట గ్రామానికి చెందిన చింతల వెంకటేశం, యాదమ్మలకు ఇద్దరు కుమారులు. ద్వితీయ కుమారుడు చింతల వేణుప్రసాద్ ఇటీవల జరిగిన టీపీబీఓ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 15వ ర్యాంక్ సాధించి టౌన్ ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్సీర్ ఉద్యోగాన్ని పొందాడు. గ్రూప్ ఫోర్త్ వార్డు ఆఫీసర్‌గా ఉద్యోగాలను సాధించాడు. స్వగ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసిన వేణుప్రసాద్, సివిల్ ఇంజినీరింగ్‌ను కాకతీయ యూనివర్సిటీలో చదివి, మాస్టర్స్ ఆఫ్ ఇంజినీరింగ్‌ను ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశాడు. ప్రత్యేక కోచింగ్ లేకుండా తన స్వశక్తితోనే ఈ స్థాయి విజయాన్ని అందుకున్న వేణుప్రసాద్ ఇంతకు ముందే గ్రూప్-4 ఉద్యోగాన్ని కూడా సాధించాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అతడిని అభినందిస్తూ అతని విజయాన్ని ప్రశంసించారు. తల్లిదండ్రుల కష్టమే తన విజయానికి ప్రధాన కారణమని, వారి ప్రోత్సాహం తనను ఈ స్థాయికి తీసుకువచ్చి, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించానని వేణు ప్రసాద్ తెలిపారు.

ప్లాస్టిక్ మోడలింగ్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం


సుమారు మూడు కోట్ల ఆస్తి నష్టం

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల పరిధి కుక్కునూరు గ్రామ శివారులోని సాయి సంతోష్ రేణుక ఇండస్ట్రీస్ ప్లాస్టిక్ మోడలింగ్ పరిశ్రమలో శనివారం అర్ధరాత్రి మంట లెగిసిపడ్డాయి చుట్టుపక్కల వారు గమనించి పరిశ్రమ యజమానికి సమాచారం అందిం చారు. ఘటన స్థలానికి చేరుకున్న పరిశ్రమ యజమానులు మన పరిశ్రమల యజమానులు ఆనంద్ రవికాంత్ ఫైర సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితి మంటలు అదుపు చేశారు. పరిశ్రమ పూర్తిగా దగ్ధమై కాలిపోయింది. అందులోని మిషిన్లు ముడి సరుకులు రెండు ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. సుమారు మూడు కోట్ల రూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. కరోనా సమయంలో పరిశ్రమ యజమాని నారాయణ మృతిచెందగా ఆయన కుమారులు ఆనంద్, రవికాంత్ పరిశ్రమను నిర్వహిస్తున్నారు. భారీ నష్టం జరిగినందున ప్రభుత్వం స్పందించి బాధితులను ఆదుకోవాలని స్థానికులు తలారి అనిమేష్ తలారి మల్లేష్ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు, ఒకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-నార్సింగి : కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధి జాతీయ రహదారి 44, వల్లూరు గ్రామం వద్ద చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి వల్లూరు గ్రామానికి చెందిన చెంబుని నరేందర్ (20) వృత్తి రీత్యా డ్రైవర్, తన పొలం పనులు చూసుకుని సోమవారం మధ్యాహ్నం 1:30 గం. లకు తన ద్విచక్ర వాహనంపై భోజనం చేయడం కోసం బయలుదేరాడు. వల్లూరు బస్ స్టాండ్ సమీపంలోకి చేరుకోగా నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న కారు ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నరేందర్ తల, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన నరేందర్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి, బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ వివరించారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



మహా శివుని ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముత్తాయి కోట గ్రామంలోని భోగి పండుగ శివాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ దర్శించుకున్నారు. వేద పండితులు శివలింగం అభిషేకం నిర్వహించి ఆశీర్వచనం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదనపుచ కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ ఆ పరమశివుని ఆరాధిస్తే అష్టైశ్వర్యాలు కలుగుతాయని, హర హర మహాదేవ శంభో శంకర అనగానే బోలా శంకరుడు భక్తుల కోరికలు తీరుస్తాడని, పరమశివుని నిత్యం ఆరాధిస్తే మోక్షం సిద్ధిస్తుందన్నారు.

ఎగవేతల ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి

- మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు విజ్ఞప్తి

నవతెలంగాణ-మెదక్



ఎగవేతల ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పాటు రైతులను మభ్యపెట్టిందన్నారు. రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో రైతులకు చేస్తామని చెప్పి కేవలం కొంతమంది రైతులకు మాత్రమే ఇచ్చి మిగతా రైతులకు ఎగనామం పెట్టిన ఎగవేతల ప్రభుత్వమన్నారు. వ్యవసాయ పనిముట్లకు ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లకు సగం ధరకే మా ప్రభుత్వం ఇస్తుందని అనేక రకాలుగా వ్యవసాయదారులను రైతులను మభ్యపెట్టిందన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వముగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా రైతు భరోసాను ఇచ్చిన మాట ప్రకారం రూ.15 వేలతో పాటు వర్షాకాలం రైతు భరోసాను కూడా రైతులకు ఇవ్వాలని కౌలు రైతులకు రైతు కూలీలకు కూడా తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థికసాయం అందిస్తా

- మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.



నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని గ్రామా లలో ఆపదలో ఉన్న ప్రతి బాధిత కుటుంబానికి తప్పకుండా ఆర్థిక సహా యం అందజేస్తున్నానని జిల్లా ఆర్థిక, ప్రణాళిక సంఘం మాజీ, శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తెలిపారు. మండలంలోని సీతారాంతండాలో ఇటీవలే మరణించిన పద్మావత్ లచ్చిరామ్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించి, తనవంతు సహాయంగా తన స్వంతంగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించి, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో బాధిత కుటుంబాలను ఎల్లవేళలా ఆర్థికంగా ఆదుకుంటానన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా ఆర్థిక సహాయం అందించిన మహేష్ గుప్తకు తండావాసులందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు గ్రామ కమిటీ అధ్యక్షులు రాజేందర్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, రాజేందర్ నాయక్, మహేందర్, విజయ్, అజయ్, మోహన్, రామ్ సింగ్, సక్రు, వెంకట్, పాల్గొన్నారు.

కిక్కిరిసిన ప్రయాణికులతో బస్సులు, రద్దీగా మారిన బస్టాండ్

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ పట్టణంలోని బస్టాండ్‌లో కిక్కిరిసిన ప్రయాణికులతో బస్సులు నిండిపోయి హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు బస్సులు వెళ్తున్నాయి. సంక్రాంతి సెలవుల ప్రభావంతో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులు భారీ స్థాయిలో సొంత గ్రామాలకు బస్సులలో బయలుదేరుతున్నారు. ఈ తరుణం లో ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో పూర్తిగా రద్దీగా, నిండ పోయి వెళ్తున్నాయి. సంక్రాంతి సెలవులు ఉన్నందున హైదరాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, గజ్వేల్, సిద్దిపేట, మేడ్చల్, నర్సాపూర్, రామయంపేట, నిర్మల్, ఆర్మూర్, తదితర ప్రాంతాలకు తూప్రాన్ మీదుగా ప్రయాణికులు ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. దీంతో తూప్రాన్ బస్టాండు ప్రయాణికులతో పూర్తిగా రద్దీగా మారిపోయింది. ప్రయాణికుల ప్రదీప్ పెరగడంతో ఆర్టీసీకి సంక్రాంతి సందర్భంగా లాభాలు చేకూరనున్నాయి.

నస్కల్ రోడ్డు కోసం 3వ రోజు రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నస్కల్ గ్రామస్తులకు మండల బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నస్కల్ రోడ్డు పనులను మొదలుపెట్టడం జరిగిందన్నారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినప్పటికీ నస్కల్ చల్మెడ రాంపూర్ నందగోకుల్ నగరం గ్రామ ప్రజల ఇబ్బందులు స్థానిక ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావుకు గుర్తు రావడంలేదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రోడ్డు పనులను వెంటనే పూర్తి చేస్తానని ప్రజలకు ఆనాడు హామీ ఇచ్చి మర్చిపోవడం ఎంతవరకు సమంజసమని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే, అధికారులు వెంటనే స్పందించి నస్కల్ చల్మెడ గ్రామాలకు బీటీ రోడ్డు వేసేలా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రిలే నిరాహార దీక్షలు చేస్తున్న వారికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎల్లం యాదవ్, దుబాసి సంజీవ్, దుర్గయ్య, చల్మెడ మాజీ ఎంపీటీసీ నంద్యాల బాల్రెడ్డి, రమావత్ నరేందర్, నిజాంపేట గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు, సంగు స్వామి, రెడ్డి శెట్టి రవీందర్, ఎల్ రాములు, తిరుమల్ గౌడ్, తాడేం మల్లేశం, నగేష్, వడ్ల మల్లేష్, పాల్గొన్నారు.

చిట్కుల్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచేడ్ మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డిని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో జనాభా కలిగివున్న గ్రామపంచాయతీ యువకులు గ్రామస్తులకు గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామ ప్రజలకు సేవ చేయడానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. గ్రంథాలయ ఏర్పాటుకు కృషి చేస్తానని సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల్, వెంకట్ రెడ్డి, భూమయ్య, భాగయ్య పాల్గొన్నారు.



సికింద్లాపూర్ దేవాలయం వద్ద టెండర్ వేలం

నవతెలంగాణ-శివ్వంపేట



ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మండలంలోని సికింద్లాపూర్ శ్రీలక్ష్మీనర్సింహా స్వామి దేవాలయం వద్ద సోమవారం బహిరంగ టెండర్ వేలం పాట నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణధికారి శశిధర్, ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ తెలిపారు. దేవాదాయ, ధర్మదాయ శాఖ మెదక్ డివిజన్ ఇన్స్ పెక్టర్ రంగారావు, జిల్లా అధికారుల సమక్షంలో నిర్వహించిన బహిరంగ వేలంలో దేవాలయం వద్ద కొబ్బరికాయలు విక్రయించు కొనుటకు టెండర్ ను హత్నూర మండలం దౌల్తాబాద్‌కు చెందిన చెట్టుపల్లి వెంకటేష్ గౌడ్ అత్యధిక పాటపాడి రూ.2.20 లక్షలకు కైవసం చేసుకోగా భక్తులకు లడ్డు, పులిహోర విక్రయించుకొనుటకు టెండర్‌ను గోమారం గ్రామానికి చెందిన గంగిరెడ్డి వీరారెడ్డి రూ.2.57 లక్షలకు దక్కించుకున్నారు. ఒక సంవత్సరం పాటు విక్రయం జరుపుకొనుటకు టెండర్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాశ ఆంజనేయులు చారి, మాజీ ఉపసర్పంచ్ రామారం నర్సిములు, ఆలయ సిబ్బంది నర్సింహారెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని తిరుమల స్వామి దేవస్థానం

- దాదాపు 900 సంవత్సరాల చరిత్ర గల ఆలయం
- 284 ఎకరాల ఆలయ భూములు, దాదాపు 60 ఎకరాల వరకు లీజుకు
- పట్టించుకోని అధికారులు పాలకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే
- అభివృద్ధి చేయాలని మండల ప్రజల వేడుకోలు

నవతెలంగాణ-నిజాంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్తున్నది. కానీ మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామ శివారులో గల తిరుమల స్వామి దేవాలయము ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని మండల ప్రజలు వాపోతున్నారు. దాదాపు 900 సంవత్సరాల చరిత్ర గల ఈ దేవాలయం ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అనే చందంగా ఉన్నదని చెప్పవచ్చు. ఈ గ్రామం మెదక్ నియోజకవర్గ తాజా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి సొంత గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్నది. ఆలయానికి ఎండోమెంట్ భూములు 284 ఎకరాలు ఉన్నది. అందులో నుంచి సుమారు 90 ఎకరాల వరకు వ్యవసాయానికి లీజుకు ఇవ్వడం జరిగిందని ఈవో రవికుమార్ తెలిపారు. ప్రతి సంవత్సరము మాఘమాస నెలలో మూడు రోజుల పాటు జాతర జరుగుంది. ఇక్కడ కోరిన కోరికలు తీర్చే తిరుమల స్వామి దేవుడిని భక్తులు అత్యంత విశ్వాసంతో కొలుస్తారు. కామారెడ్డి, సిద్దిపేట జిల్లాలతో పాటు మెదక్ జిల్లా, బిబిపేట, బిక్కనూరు రామాయంపేట, దోమకొండ, దౌల్తాబాద్, చేగుంట, భూంపల్లి, దుబ్బాక, మండలాల నుంచి భక్తులు అత్యధికంగా పాల్గొని మూడు రోజులు జరిగే జాతరను విజయవంతంగా నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధిని మాత్రం గత బీఆర్ఎస్ ప్రభుత్వ పట్టించుకోలేదు. తాజా మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి దాదాపు 20 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో తిరుమల స్వామి ఆలయాన్ని ఆధునికరిస్తానని చెప్పి మరచిపోయారని పలువురు పేర్కొన్నారు. ప్రస్తుత మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

బీఆర్ఎస్ అసమ్మతి నాయకులతో కాంగ్రెస్ మంతనాలు

- కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు
- త్వరతో చేరేందుకు ముహుర్తం ఖరారు



నవతెలంగాణ-మనోహరాబాద్

బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డితో మంతనాలు జరిపారు. బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమ సమయంలో నుంచి పార్టీ కోసం పనిచేసిన తమకు పార్టీలో సరైన గౌరవం దక్కకపోవడంతో పాటు అవమానపరుస్తున్న బీఆర్ఎస్ పార్టీలో ఉండలేమంటూ బీఆర్ఎస్ పార్టీ ఉద్యమనాయకులు త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నద్ధమవుతున్నట్లు 'నవతెలంగాణ పత్రికలో సోమవారం వచ్చిన వార్తతో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి బీఆర్ఎస్ అసమ్మతి నాయకులతో మంతనాలు జరిపారు. సోమవారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు ఉద్యమ నాయకులు మాజీ వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోతు మంగ్యానాయక్, కూచారం మాజీ సర్పంచ్ మజ్జత్ విఠల్‌లతో మంతనాలు జరిపారు. పార్టీలో చేరేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు వారు నర్సారెడ్డికి వివరించినట్లు తెలిపారు. అనంతరం మాలోతు మంగ్యా నాయక్ మాట్లాడుతూ తాము 20వ తేదీలోగా ఉమ్మడి మండలంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులమంతా కలిసి సమావేశం ఏర్పాటు చేసుకుని కాంగెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీపై అసమ్మతితో ఉన్నారని ఉమ్మడి మండలం నుంచి మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసిలు, సీనియర్ నాయకులు కలిసి ఒకేసారి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, నాయకులు ఎలక్షన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ్వగోని పెంటాగౌడ్, ర్యాకల కృష్ణాగౌడ్, మన్నె కళ్యాణ్ ముదిరాజ్, మున్సిపల్ కౌన్సిలర్ జిన్న భగవాన్‌రెడ్డి, కాళ్ళకల్ ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్, లద్దిపీర్ల శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, శోభన్‌రాజ్‌గౌడ్, పల్లెర్ల రవిందర్‌గుప్త, వంగాల రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

పండగ పూట పాపన్నపేటలో నీటి కష్టాలు

- చెడిపోయి నాలుగు నెలలవుతున్న. మరమ్మత్తులు చేయించని వైనం
- ప్రజలే, నాయకులే, ముందుకు వచ్చి .. మరమ్మతులు చేయించాలి. పంచాయతీ సెక్రెటరీ నహీం
- బిల్లులు లేకనే ఇక్కట్లు

నవతెలంగాణ-పాపన్నపేట



సంక్రాంతి పండుగ రోజు కడివెడు నీటి కోసం మహిళలు కన్నీటి కష్టాలు పడుతున్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని దుర్గమ్మ గైన్, కాలనీ లోని సింగిల్ ఫేజ్ మోటార్‌లు చెడిపోయి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. పాత పోస్ట్ ఆఫీస్ వద్ద శ్రీరామ్ వాళ్ళ ఇంటి వద్ద సింగిల్ ఫేస్ మోటర్లు చెడిపోయి నాలుగు నెలలు అవుతున్నా రిపేర్ చేయించకపోవడంతో పక్కనే ఉన్న కాలనీలోని బురుజు వద్ద సింగిల్స్ మోటార్ ప్రజల తాకిడి ఎక్కువైంది. దీంతో కాస్త అది కూడా చెడిపోయి వారం రోజులు గడుస్తుంది. వీరభద్ర కిరాణం ముందున్న సింగిల్ ఫేస్ మోటార్‌లో పూర్తిగా నీటిమట్టం తగ్గిపోయి నీళ్లు రాకపోవడంతో కాలనీ వాసులకు మరింత నీటి గోస మొదలైంది. అంతేకాకుండా మిషన్ భగీరథ నీళ్ల ఏ రోజు వస్తాయో ఎప్పుడు బంద్ అవుతాయో అధికారులకే తెలియని పరిస్థితి దాపురించింది. సోమవారం పాపన్న పేటలో మిషన్ భగీరథ నీళ్ల రాక, సింగిల్ ఫేస్ మోటార్లు పూర్తిగా చెడి పోవడంతో పండగ పూటనాన ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంపై పంచాయతీ సెక్రటరీ నహీంకు వివరణ కోరగా పంచాయతీలో నిధులు లేకపోవడం వల్ల నాలుగు నెలల నుంచి మరమ్మతులు చేయించిన వారికి బకాయిలు చెల్లించలేము. రిపేర్ చేయించడానికి డబ్బులు లేకపోవడంతో చేయించలేక పోతున్నాం. కాలనీలోని ప్రజలు, నాయకులే ముందుకు వచ్చి మరమ్మత్తులకు డబ్బులు వెచ్చించి రిపేర్ చేసుకోవాలన్నారు.

9 మొబైల్ ఫోన్లు రికవరీ

- సీఐ నాగరాజు

నవతెలంగాణ-మెదక్



మెదక్ పట్టణంలో 9 మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసి, వాటిని బాధితులకు సీఐ నాగరాజు అందజేశారు. ఫోన్ పోగొట్టుకొన్న వ్యక్తులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. ఈ పోర్టల్ ఆధారంగా రికవరి చేసిన ఫోన్లను సంబంధిత భాదితులకు అప్పగించామని తెలిపారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టలక్ష వివరాలను నమోదు చేస్తే కోల్పోయిన ఫోన్‌ను తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. మొబైల్స్‌ను రికవరీ చేయడంలో కృషి చేసిన సిబ్బందిని సీఐ నాగరాజు అభినందించారు.

భక్తులతో కిటకిటలాడిన బగలాముఖీ శక్తిపీఠం

నవతెలంగాణ-శివ్వంపేట



ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా దేశంలోనే మొట్టమొదటిసరిగా తెలుగు రాష్ట్రాలలోనే ప్రప్రథమంగా నిర్మితమైన అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీ బగలాముఖీ శక్తిపీఠంలో పౌర్ణిమ పర్వదినం సందర్భంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, మహాపూజలు నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన అమ్మవారి భక్తులతో శక్తిపీఠం కిటకిటలాడింది. ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా అభిషేకం, మంత్రపుష్పం, మంగళహారతి కార్యక్రమా లను అత్యంత వైభవంగా నిర్వహించి, వివిధ రకాల ఫలాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించారు.

అమ్మవారి భక్తులకు అన్నదానం

పౌర్ణిమ పర్వదినం సందర్భంగా అమ్మవారి దర్శనభాగ్యం కోసం విచ్చేసిన భక్తులందరికి తన తల్లిదండ్రులు స్వర్గీయ జిన్నారం పెద్దగోని లింగయ్య గౌడ్, అంజమ్మ స్మారకార్థం గూడూరు గ్రామానికి చెందిన శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది, బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులు స్వంతంగా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.

నేటి నుంచి స్వయంభు శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ప్రారంభం

నవతెలంగాణ-తూప్రాన్



మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు మంగళవారం ప్రారంభమై 16వ తేదిన ముగియనున్నాయి. ఇందుకుగాను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో రామప్ప జాతర ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మూడు రోజుల నిర్వహించే జాతర ఉత్సవాల్లో మొదటి రోజు ఉదయం పుణ్య వచనము, దేవత ఆహ్వానము, గణపతి పూజ, మహా రుద్రాభిషేకం, సాయం త్రం బోనాల బండ ఊరేగింపు, భక్తులు తమ కోరికలు తీరినందుకు సమర్పించే బెల్లము వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బుధవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మధ్యాహ్నాము స్వామివారి గోపాల కాలువలు, స్వామివారి ఊరేగింపు కార్యక్రమాలు చేపట్టను న్నారు. గురువారం ఉదయం 5 గంటల సమయంలో హెూమము, తదుపరి రథోత్సవము, మహాన్యాస పూర్వక రుద్ర అభిషేకము నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజ లు, సుదూర ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో భక్తులు ఈ జాతరకు ప్రత్యేకంగా విచ్చేస్తారు. వివిధ ప్రాంతాల నుంచి రామప్ప జాతరలో వారందరికీ దర్శనం కల్పించేందుకు తగిన ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. జాతరలో వివిధ రకాల దుకాణ సముదాలు జోరుగా ఏర్పాటు కానున్నాయి. ఈ జాతరకు తూప్రాన్ ఎస్సై జి.శివానందం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ
సిద్దిపేట
మంగళవారం | 14 జనవరి 2025 | www.navatelangana.com

ప్రజల పక్షాన నిలిచే పత్రిక "నవతెలంగాణ"

- ఎస్ఐ పుల్ల అఖిలాష్

నవతెలంగాణ-కోహెడ



ప్రజల పక్షాన నిలిచే పత్రిక నవతెలంగాణ అని ఎస్ఐ పుల్ల అఖిలాష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో 2025 నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుదినం జనస్వరం నినాదంతో ప్రజల పక్షాన నిలిచిందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సమస్యలను పరిష్కరించడంలో పత్రికల కృషి అభినందనీయం అన్నారు. నిజాలని వెలికి తీసి ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, సీనియర్ నాయకులు బందెల బాలకిషన్, కోహెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముల్కల హరీష్, ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ కొమురయ్య, కానిస్టేబుల్ లు రాజు, గ్రామస్తులు తాడెం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా 'నవతెలంగాణ'

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి

నవతెలంగాణ-సిద్ధిపేట



బడుగు, బలహీన వర్గాలకు, నిరుపేద ప్రజలకు ఎల్లప్పుడూ వారికి అండగా ఉండి, వారి సమస్యల పరిష్కారంలో కృషి చేస్తున్న ఏకైక పత్రిక 'నవతెలంగాణ' అని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. సోమవారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నవతెలంగాణ మేనేజర్ రేవంత్ కుమార్, డివిజన్ ఇంచార్జ్ యాదగిరి, జర్నలిస్టులు బాలరాజ్, మహేష్, కిష్టయ్య, మంజీరా దళిత సేవాసమితి జిల్లా అధ్యక్షులు కిరణ్ పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్ధిపేట



జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా చేసుకోవాలని, ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, పసిడి పంటలతో పరిడ విల్లాలన్నారు. సంక్రాంతి సందర్భంగా ఎగరవేసే పతంగుల పట్ల చిన్నారుల పై తల్లి తండ్రులు ద్రుష్టి పెట్టాలని, తగు జాగ్రత్తలు తీసువాలని సూచించారు.

పోగొట్టుకున్న మొబైల్ బాధితులకు అందజేత

నవతెలంగాణ-రాయపోల్



పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి సోమవారం బాధితుడికి అప్పగించామని రాయపోల్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన గల్వ మహిపాల్ రెడ్డి తన మొబైల్ ఫోన్ గత కొద్ది రోజుల క్రితం పోగొట్టుకున్నాడు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వెబ్సైట్ లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి ఫోన్ అందజేయడం జరిగిందన్నారు. ఈ పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షునిగా మోకు ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు బీజేపీ మండల అధ్యక్షునిగా గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన మోకు ఉదయ్ కుమార్ రెడ్డిని నియమించినట్లు జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ తనపై నమ్మకంతో మద్దూరు మండల బీజేపీ అధ్యక్షునిగా నియమించిన జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్, పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్‌లో 20 మంది ఎంపిక

నవతెలంగాణ-దుబ్బాక



యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం దుబ్బాక పట్టణంలోని సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్‌లో నిర్వహించిన 'కరాటే బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్'లో 20 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. వారు మాట్లాడుతూ, అమ్మాయిలు ఆత్మ రక్షణ కోసం కరాటే విద్యను నేర్చుకోవడం తప్పనిసరని సూచించారు. ఈ సందర్భంగా విజేతలకు బ్లూ,గ్రీన్,ఆరెంజ్, ఎల్లో బెల్టులను ప్రధానం చేశామన్నారు. వారి వెంట యశ్వంత్ ఉన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేయండి

- డీడీఎఫ్

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించేలా కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కృషి చేయాలని దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం (డీడీఎఫ్) అధ్యక్షులు మాడబోయిన శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డీడీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం దుబ్బాకలోని సీఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. దుబ్బాక అభివృద్ధి రెవెన్యూ డివిజన్ తోనే సాధ్యమన్నారు. డీడీఎఫ్ ప్రతినిధులు మర్గల రాజేష్, సంతోష్, అరవింద్, రాజేష్, యాదగిరి ఉన్నారు.

దూల్మిట్టలో కొనసాగుతున్న క్రీడలు

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండల కేంద్రంలో దూల్మిట్ట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న కబడ్డీ వాలీబాల్ పోటీలు పోటాపోటీన జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్, జిల్లా వరంగల్, కరీంనగర్, జిల్లాల నుండి కబడ్డీ వాలీబాల్ క్రీడా జట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూల్మిట్ట, స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడలు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని సలా క్ పూర్ గ్రామంలో జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి వాలీబాల్ క్రీడలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జనతా గ్యారేజ్ వ్యవస్థాపకుడు బియ్య రమేష్, మాట్లాడుతూ యువతి యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, క్రీడ నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొంటే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు కూడా చెడువాట్లు దూరంగా ఉంటూ ఆటల పైన ఆసక్తి పెంచుకుంటూ ఆరోగ్యంగా ఉండి వివిధ రంగాలలో రాణించాలని కోరారు. అదేవిధంగా గ్రామస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో ఆడుకునేందుకు ఆర్థికంగా ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనతా గ్యారేజ్ టీం సభ్యులు , యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు .

లచ్చపేటలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-దుబ్బాక

మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డులో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ రఫీయోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు ముఖ్యాతిథులుగా ఎస్ఐ వీ.గంగరాజు హాజరై మాట్లాడారు. భోగి,సంక్రాంతి, కనుమ పండగలను ఆనందంగా చేసుకోవాలని, పతంగులు ఎగరేసే సమయంలో జాగ్రత్త వహించాలన్నారు. పోటీల్లోప్రతిభ కనబరిచిన మహిళలకు దుబ్బాక ఎస్ఐ, రఫీయొద్దీన్ బహుమతులను అందజేశారు. వారి వెంట ప్రొబేషనరీ ఎస్ఐ కీర్తి రాజు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఇంగు శోభ, పలువురున్నారు.



'నవతెలంగాణ' అంటేనే కష్టజీవుల పత్రిక

- వాస్తవాలను రాసే పత్రిక
- సీపీఐ (ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



నవతెలంగాణ అంటేనే కష్టజీవుల పత్రిక అని సీపీఐ(ఎం)సిద్ధిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నవతెలంగాణ 2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నవతె లంగాణ పత్రిక గత పది ఏండ్లుగా విజయ వంతంగా ముందుకు సాగుతుందని తెలిపా రు. నవతెలంగాణ అంటేనే పేదలు, కష్టజీ వుల పత్రిక అని, తెలంగాణ రాష్ట్రంలో నవతెలంగాణ అంటేనే కార్మిక, రైతు, కూలీలు, యువజన, విద్యార్థి, మహిళల పక్షాన నిలబడే విధంగా పేరుందన్నారు. ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న సందర్భంలో ప్రతిపక్ష పాత్ర పోషించిన పత్రిక ఏదైనా ఉందంటే అది నవతెలంగాణ మాత్రమేనని అన్నారు. గత ప్రభుత్వంలో సిద్ధిపేట జిల్లా లోని మల్లన్న సాగర్, గౌరవెల్లి ప్రాజెక్టు తోపాటు రాష్ట్రంలో అనేక ప్రాజెక్టుల పేరుతో అవినీతి చేస్తున్న సందర్భంలో వాటిని వెలికి తీసి నష్టపరిహారం ఇవ్వాలని బాధితుల పక్షా న నిలబడ్డ పత్రిక నవతెలంగాణ అని అన్నారు. సెక్యులర్ఇ జాన్ని కాపాడేదిగా మతోన్మాదాన్ని వ్యతిరేకించే పత్రికగా వాస్తవాలను ప్రజలకు చూపెట్టే పత్రిక రోజు వారీగా దిన పత్రిక నవతెలంగాణగా వర్ధిల్లు తుందన్నారు. ఈ గొప్ప పాత్రను పోషిస్తున్న పత్రికను అట్టడుగు వర్గాల ప్రజలు మరిచి పోరన్నారు. ప్రతిరోజు ఉదయం ఏ పత్రిక చదవాలంటే నవతెలం గాణ చదివితేనే వాస్తవాలు తెలుస్తాయనే పద్ధతు ల్లో నవతెలంగాణ తన క్యారెక్టర్ ను రూపు దిద్దుకుందన్నారు. ఈ పత్రికను ఆదరించి మరింత ముందుకు తీసుకుపో వాలని కోరారు. సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, పోలోజు శ్రీహరి, రాళ్ల బండి భాస్కర్,బోయిని మల్లేశం, దర్శనం రమేష్, కాశెట్టి ఆంజనే యులు, ఎర్రబోసు అశోక్, మేర్గోజు సత్యనా రాయణ,నవ తెలంగాణ పత్రిక రిపోర్టర్ మేర్గో జు జనార్ధన్ పాల్గొన్నారు.

అక్రమంగా రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి



తన వ్యవసాయ పట్టా భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డు వేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. మండల పరిధిలోని అల్వాలలో భూ సర్వే నంబర్ 76,77 గల మూడెకరాల భూమిలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, కనకయ్యలు రాత్రికి రాత్రే రోడ్డు నిర్మాణం చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీలో ఉన్నాం కదా అన్న అహంకారంతో కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం సిగ్గుచేటని మండిపడ్డారు. తనను సంప్రదించకుండా తన వ్యవసాయ భూమిలో అక్రమంగా రోడ్డు నిర్మించిన కాంగ్రెస్ నాయకులపై సిద్దిపేట జిల్లా కలెక్టర్, సిద్దిపేట సీపీ, దుబ్బాక సీఐ, మిరుదొడ్డి పోలీస్ స్టేషన్‌తో పాటు, మిరుదొడ్డి తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు తుమ్మల బాలరాజు, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి అహ్మద్ గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రూ.కోటితో దుబ్బాక మండల అభివృద్ధి

- సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన చెరుకు

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక మండలానికి ప్రత్యేకంగా రూ.కోటి నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని, త్వరలోనే ఆ నిధులతో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెడతామని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి, పెద్దగుండవెల్లి, గంభీర్ పూర్, ఆకారం, బల్వంతాపూర్ గ్రామాల్లో (ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు) రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. బల్వంతాపూర్‌లో నూతన బోరు మోటార్‌ను ప్రారంభించి మాట్లాడారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి,జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆ తర్వాత ప్రమాదంలో గాయపడ్డ మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి వార్డుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయ యాదగిరిని శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ దుబ్బాక మండల అధ్యక్షులు కొంగర రవి, ఉపాధ్యక్షులు కద్దూరి నరేందర్ రెడ్డి,జిల్లా నాయకులు అనంతుల శ్రీనివాస్, ఆకుల భరత్,వెంకటస్వామి గౌడ్, కార్యకర్తలున్నారు.

సబ్బండ వర్గాల మద్దతుకే జేఏసీ ఏర్పాటు

- మర్కుక్ మండల కన్వీనర్, కో-కన్వీనర్‌లు మొండి బిక్షపతి, కర్రోళ్లనర్సింలు

నవతెలంగాణ-మర్కుక్



హైదరాబాద్ పట్టణంలో ఫిబ్రవరి 7న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష దప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మాదిగ మాదిగ ఉపకులాల పైన ఉందని మర్కుక్ మండల మాదిగ ,మాదిగ ఉపకులాల జేఏసీ కన్వీనర్ మొండి బిక్షపతి మాదిగ , కో కన్వీనర్ కర్రోళ్ల నర్సింలు మాదిగలు పిలుపు నిచ్చారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో మాదిగ ,మాదిగ ఉపకులాల జేఏసీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ చివరి ఘట్టంలో ఉన్నందున సబ్బండ వర్గాల మద్దతును ఏకం చేయడానికి ఈ కమిటీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పనిచేస్తుందన్నారు. ఈ సభను విజయవంతం చేయడానికి జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన కమిటీలను నిర్మాణం చేస్తామన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటంలో పనిచేసిన నేతలు వయసుకు అతీతంగా అందరిని కలుపుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఇంటికి ఒక దప్పు ఊరికి ఒక బస్సు తో బయలుదేరాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండల జేఏసీ అధ్యక్షులు మాసపాక యాదగిరి,అధికార ప్రతినిధి. జంగని బాలకృష్ణ జగదేవపూర్ మండల జేఏసీ ఉపాధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి, జేఏసీ నాయకులు తుప్ప నాగరాజు, నాయకులు ఎం.రాములు, సాయిలు, పోశయ్య తదితరులున్నారు.

సింథటిక్ మాంజా అత్యంత ప్రమాదకరం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్/గజ్వేల్

తెలిసి తెలియని కారణంగా సింథటిక్ మాంజా వినియోగంతో వన్యప్రాణులు మృత్యువాత, యువత, చిన్నారులు మృతి చెందుతున్నట్లు గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్, సెక్షన్ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వం సింథటిక్ మాంజాను నిషేధించడంతో గజ్వేల్ పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలోని దుకాణాల్లో సింథటిక్ మాంజా విక్రయం అరికట్టేందుకు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు దుకాణాల్లోని సింథటిక్ మాంజాను స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసులు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు. గాజుపొడి, సింథటిక్, నైలాన్ తదితర పదార్థాలతో తయారుచేసే పదునైన మాంజా వాకూడదన్నారు. ఈ మాంజ వల్ల పక్షులు, మానవులు, పర్యావరణానికి చేటు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మాంజాతో జరిగే అనర్థాలు, దుష్ప్రపరిణామాలు, పొంచి ఉన్న ముప్పు, ప్రమాదంపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకోసం యువత ముందుకు వచ్చి ప్రజల్లో చైతన్యం చేయాలని స్పష్టం చేశారు. ఈ మాంజా వినియోగాన్ని నిషేధించడంతో అక్రమంగా విక్రయిస్తే చట్ట ప్రకారం జైలు శిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-సిద్ధిపేట

పతంగుల దుకాణాలల్లో నిషేధిత సింథటిక్ మాంజా అమ్ముతున్నారా అని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గాలిపటాల, కైట్స్, పతంగుల షాపుల్లో తనిఖీలు నిర్వహించామన్నారు. ప్రభుత్వం నిషేధించిన మాంజాను ఎవరైనా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్మిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరమని, రోడ్లపై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి కూడా అది చూడకుండా మెడకు, కాళ్లకు తట్టుకొని చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. పర్యవరణానికి హాని కలిగించే చైనా మాంజా ఎవరు కూడా ఉపయోగించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాశిరెడ్డిపల్లిలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని కాశిరెడ్డి పల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా సామాజిక కార్యకర్త సకినాల భాస్కర్ అధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గ్రామ మహిళలు 55 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యాక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్, మండల ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరిలు హజరై వారు మాటా డుతూ రంగవల్లుల పోటీలో పాల్గొన్న మహిళలు పోటీపడి వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. పోటీల్లో పాల్గొన్న మహిళలు ఒకరిని మించి ఒకరు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను స్పృశిస్తూ ప్రకృతి రమణీయతను పర్యావరణాన్ని పచ్చదనం అందాలను, రంగవల్లుల్లో చూపించి, తమ ముగ్గుల ప్రతిభను ప్రదర్శించారన్నారు. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే ముగ్గుల పోటీలు అభినందనీయమన్నారు. మకర సంక్రాంతి పండుగలో అంతరార్థం ఉందని, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయంలో ఏర్పడే నూతన క్రాంతి ప్రజల జీవితాల్లో ప్రజల జీవితాల్లో నింపుతుం దన్నారు.ఈ సందర్భంగా దాత సామాజిక కార్యకర్త సకినాల భాస్కర్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలను నిర్వహిస్తూ సంస్కృతిని భావితరానికి అందేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇంటి పెద్దవారు పండగల మూలాలను పిల్లలకు వివరిస్తూ సంస్కృతిని కాపాడాలని సూచించారు. ఈ తరం పిల్లలు ఆధునికత వైపు మొగ్గు చూపుతూ, సంస్కృతి దూరమవుతున్నారన్నారు. రంగవల్లుల పోటీల్లో ప్రధాన బహుమతి పర్యావరణ, ప్రకృతి సంరక్షణ మేళవిస్తూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అద్భుతంగా తన ముగ్గులో చాటి చెప్పిన వాణి మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. రెండవ బహుమతి అంజలి, మూడవ బహుమతి అప్పాల రవళి , నాల్గవ బహుమతి జి.స్వాతి ,ఐదవ బహుమతి కావ్యలు అందుకున్నారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న 55 మంది మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగం వెంకటేష్ ,కాంగ్రెస్ యూత్ నాయకులు అప్పాల రమేష్, దామరకుంట కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్ ,నాయకులు వనం అంజనేయులు, డీలర్ కిష్టయ్య, ప్రభాకర్, బీర్ భల్ సింగ్, మేర మల్లేశం, సత్తయ్య, తదితరులున్నారు .

రాజ్యాంగం మూలంగానే నేడు ఉన్నత స్థానం

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

నవతెలంగాణ-మిరుదొడ్డి



అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మూలంగా నేడు ఆయన హక్కులు కల్పించిన వలన ఈరోజు ఉన్నత స్థాయిలో ఎదుగుతున్నామని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. సోమవారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీతులకు ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల ఢిల్లీలో అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత గుర్రాల శ్రీనివాస్ , నేషనల్ సేవా రత్న అవార్డు గ్రహీత జర్నలిస్టు కుంభాల రవీందర్ ,నేషనల్ కార్మిక అవార్డు గ్రహీత సుంకరి యాదగిరి శాలువతో వారు సన్మానం చేశారు. పి శంకర్ నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ. దళితుల బహుజన అభ్యుదయ వాదులకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రజా ఉద్యమాల్లో దళిత బహుజన,ఉద్యమాల్లో తమ వంతుగా కీలకపాత్రను పోషించడం ద్వారా వారికి జాతీయస్థాయి అవార్డులు దక్కడం హర్షం వ్యక్తం చేశారు. పి శంకర్ మాట్లాడుతూ సమావేశంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అవార్డులు రావడానికి కృషి చేసిన బిఎస్పి సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పీఎస్‌సీఎస్ చైర్మెన్ కైలాసం ఎస్సీ ఎస్టీ డీవీఎంసి నెంబర్ దుబ్బరాజం స్థానిక గ్రామ సర్పంచి తాజా మాజీ స్వరూప బుచ్చయ్య, మిరుదొడ్డి తాజా మాజీ జెడ్పీటీసీ సుకూరి లక్ష్మి లింగం, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు పోలీస్ రాజన్న, మాజీ ఎంపీపీ పద్మ శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడుతున్న సంక్రాంతి సంబరాలు

- గజ్వేల్‌లో ఘనంగా కైట్ ఫెస్టివల్
- ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి సంబురాలు అద్దం పడుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయం త్రం గజ్వేల్ పట్టణంలో కైట్ ఫెస్టివల్ ప్రారంభించిన సంద ర్భంగా ఆయన మాట్లాడారు. సంక్రాంతి పర్వదినాలలో చిన్న పెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేయడం ప్రత్యేక తగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు. అయితే మూడు రోజుల పాటు కనుమ, భోగి, మకర పండగలు నిర్వహించుకుంటూ ఉండగా కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలతో సందడి చేసుకోనున్నట్లు చెప్పారు. అత్యంత ప్రమాదమైన చైనా మాంజ వినియోగించి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూం రెడ్డి, ఆయా మండలాల పార్టీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, కిష్టా గౌడ్, రవీందర్ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

బండ మల్లన్న జాతరకు సర్వం సిద్ధం

- భక్తుల పాలిట ప్రత్యేక దైవం
- ముగిసిన బోనాల జాతర
- 14న బండ మల్లన్న జాతర
- భారీగా తరలి రానున్న భక్తులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

భక్తుల కొంగుబంగారం గెలిపిస్తూ భక్తుల పేరిట కొలువుతీరిన బండ మల్లన్న జాతర సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామ శివారులో ఉన్న బండ మల్లన్న దేవాలయానికి అంగరంగ వైభవంగా జాతర ఘనంగా నిర్వహిస్తారు. ఈ దేవాలయం వద్ద ప్రతి ఏటా భక్తులు సంక్రాంతి సందర్భంగా జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ యొక్క బండ మల్లన్న ఆలయం 120 ఎకరాల విస్తీర్ణంలో 80 గజాల ఎత్తు ఉన్న బండపై సాక్షాత్తు శంకరుడు ప్రతిరూపమై మల్లికార్జున స్వామిగా అవతరించి ఇక్కడి భక్తుల పాలిట ప్రత్యక్ష దైవంగా అవతరించాడని ప్రజల విశ్వాసం. విశాలమైన బండపై రాజరాజేశ్వర స్వామి దేవాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం, పాండవుల విగ్రహాలు, హనుమాన్ దేవాలయం, నాగదేవత ఆలయం, పోచమ్మ దేవాలయం తోపాటు పుట్టుగుండం దర్శనమిస్తుంటాయి. ప్రతీ ఏడాది జనవరి మొదటి వారంలో బండపై బోనాలతో ప్రారంభమై సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా సంక్రాంతి పర్వదినాన బండ చుట్టూ వీరారెడ్డిపల్లి, జంగపల్లి, గాజులపల్లి, అల్మాజీ పూర్ గ్రామాలకు చెందిన బోనాల బండ్లు బండపై ఊరేగింపుగా తిరుగుతాయి. బండపై పుట్టుగుం డంలో దశాబ్దాలుగా బావిలో నీరు ఎన్ని కరువు కాటకాలు ఎదురైనా నేటికీ ఉంది. బండ మల్లన్న జాతర ఈ నెల 14,15 రెండు రోజుల పాటు బండపైన అలాగే వీరారెడ్డిపల్లి, జంగాపల్లి ఈ రెండు గ్రామాల్లో జాతర చేసుకుంటారు. బండలో వెలిసిన, కారణంగా బండ మల్లన్నగా పేరు ప్రఖ్యాతలుగా ప్రసిద్ధి చెందింది. ఈ జాతరకు వరంగల్, కరీంనగర్ హైదరాబాద్ రంగారెడ్డి నిజామాబాద్ వంటి జిల్లాల నుంచే కాకుండా వివిధ రాష్టాల నుంచి కూడా బండ మల్లన్న స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.

భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి



జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాటు చేసినట్లు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు పన్యాల వెంకటరెడ్డి, కంచం యాదగిరి, మాజీ ఎంపీటీసీ బాల మల్లేశం గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ లింగాల వెంకట్ రెడ్డి, ఆలయ అర్చకులు, జంగం కొమురయ్య, చెబుతున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రు లు కావాలని కోరారు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

పటిష్టమైన భద్రతా, బందోబస్తు

-దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్, ఎస్ఐ హరీష్ గౌడ్



ఈ ఉత్సవాల్లో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుం డా పటిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేశాం. కావాల్సిన పోలీసు బలగాలు సిబ్బందితో పాటు ముగ్గురు ఎస్ఐలతో పాటు ఏర్పాట్లు పూర్తి అయ్యింది. జాతరలో దొంగలు, ఆపరిచితుల దృష్ట్యా భద్రత పెంచాం. భక్తులకు ఎవరైనా అపరిచితులు అనుమానాలు కనిపిస్తే ప్రత్యేక హెల్ప్ డెస్క్ లేదా సంబంధిత పోలీసులకు, అవసరమైతే డయల్ 100చేయాలన్నారు.

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలి

-మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

క్రీడకారులు క్రీడస్ఫూర్తిని పదర్శిస్తూ, క్రికెట్‌లో బాగా రాణించి భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి ఆడాలని మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో సబ్ స్టేషన్ పక్కన గ్రౌండ్‌లో సంక్రాంతి పండగను పురస్కరించుకొని హుస్నాబాద్ ప్రీమియం లీగ్ (హెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో 20-20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. క్రీడాకారులకి క్రీడల పరంగా తమ వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రథమ బహుమతి రూ.15వేలు కర్ణకంటి మంజులరెడ్డి, సెకండ్ ప్రైజ్ రూ.10వేలు అక్కు శ్రీనివాస్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ రూ.5వేలు రవి అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అక్కు శ్రీనివాస్, ఠాకూర్ దిలీప్ సింగ్, చల్ల రాకేష్, దొడ్ల శ్రీధర్, ఎగురి రవి, ఠాకూర్ మని, జాల శ్రీనివాస్, సుంకరి శ్రీకాంత్ పాల్గొన్నారు.



గజగజ వణికిస్తున్న చలిపులి




నవతెలంగాణ-గజ్వేల్

చలి పులిగా మారి గజగజ వణికిస్తోంది. ఉదయం, రాత్రి వేళల్లో ఇంట బయట తిరగాగానికి ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు వేకువ జామున పొగమంచు తోడు కావడంతో చిరు వ్యాపారులు, వాహన వారులు అవస్తలు పడుతున్నారు. సిద్దిపేట జిల్లాలో గడిచిన వారం రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతూనే ఉన్నాయి. ప్రతీరోజు 11 ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదయింది. జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్ ,చేర్యాల, తదితర మండలాల్లో ఉదయం 9 గంటల వరకు పొగ మంచు కారణంగా వాహనదారులకు దారి కనిపించక ఇబ్బందులు పడ్డారు. పొగమంచు చలితో జిల్లాలో ప్రజలు ఇబ్బందులు, చిరు వ్యాపారులు, నడకదారులు, చలి తీవ్రతకు జాగ్రతలు మరింత ఉష్ణోగ్రతలు పడిపోతున్న సంబంధిత శాఖ అధికారులు తెలుపుతున్నారు. ఉదయం, రాత్రి వేళలో కాకుండా సగటు ఉష్ణోగ్రత ఉంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

హుస్నాబాద్, దుబ్బాక తదితర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తున్న వారు, కూరగాయలు, పాల వ్యాపారులు ఉదయం చలితీవ్రతలోనే ఇబ్బందులు పడుతూ పనులు చేసుకుంటున్నారు. చలి తీవ్రంగా ఉండటంతో వైద్యులు పలు సూచనలు సలహాలు చేస్తున్నారు. ముఖ్యంగా వృద్దులు, దీర్ఘ కాలిక వ్యాదులు కల్గిన వారు, శ్వాసకి సంబంధించన వారు, తదితర వాధ్యిగస్తులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



పల్లెల్లో పట్టణాల్లో...

రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలి తీవ్రత పెరిగి ఉదయం, సాయంత్రం వేళల్లో, ఉదయం 10 గంటల వరకు ఇళ్లలోనే గడుపుతున్నారు. గజ్వేల్, సిద్దిపేట,

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన కసిన్య నాయక్ అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం తెలుసుకొని మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి సోమవారం మృతుని కుటుంబానికి రూ.5000లు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, రాజు, కిష్టోల శీను, ఆంజనేయులు, అంజా గౌడ్, ఎర్ర మల్లయ్య, నరేందర్ నాయక్, విట్టల్, యాదగిరి, రవి, సత్యం, దేవనందం, రాజు, జైపాల్, నక్కరాజు, మల్లేశం, రమేష్, వస్రం, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజీవితంలో నిరంతరం ప్రజల పక్షంగా నవతెలంగాణ దినపత్రిక



తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ డివిజన్ పరిధిలోని నవతెలంగాణ స్థానిక రిపోర్టర్ బాలసాయి హరిప్రసాద్ ఆధ్వర్యంలో డీఎస్పీ వెంకట్ రెడ్డి సమక్షంలో నవతెలంగాణ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా జీవితంలో నిరంతరంగా ప్రజల పక్షంగా నిలబడి ప్రజా సమస్యలపై నిర్విరామంగా కృషి చేస్తున్న దినపత్రిక నవతెలంగాణ అని పేర్కొన్నారు. నవతెలంగాణ దినపత్రిక ప్రజాపక్షంగానే ఉంటుందని, ఎవరికి తొత్తుగా పనిచేయదన్నారు. నవతెలంగాణ దినపత్రిక ప్రజా సమస్యలనే ఎక్కువగా ప్రస్తావించే పత్రిక అని పేర్కొన్నారు.ప్రజలకు ఉపయోగకరమైన వార్తలను రాయడమే ప్రధాన కర్తవ్యంగా భావించే దినపత్రిక నవతెలంగాణ అని తెలిపారు. నవతెలంగాణ పత్రికల్లో వచ్చే వార్తల్లో ప్రజా ప్రయోజనాలపై దృష్టి సారిస్తుందన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ నిజాలను నిక్కచ్చిగా కచ్చితంగా ప్రజల ముందుకు తీసుకువచ్చే పత్రిక అని తెలిపారు. తూప్రాన్ డివిజన్ పరిధిలోని నవ తెలంగాణ దినపత్రికకు ప్రజా ఆదరణ పొంది ఉందన్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ యాజమాన్యానికి డిఎస్పి వెంకటరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్సై జి.శివానందం, నర్సాపూర్ డివిజన్ ఏడివిటి ఇన్చార్జి మహిపాల్,ఉమ్మడి జిల్లా సర్కులేషన్ ఇంచార్జి నారాయణ, నార్సింగి నవతెలంగాణ రిపోర్టర్ సలీం,తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ నెంబర్ అక్కలి రాజు భార్య లలితకు రూ. 54 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ సహకారంతో రాంపూర్ దయాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతో సహాయ పడుతుందన్నారు. చెక్కులను మంజూరు చేయించిన వైస్ చైర్మన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎంపీటీసీ కుమ్మరి భాగ్యలక్ష్మి సిద్ధ రాములు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కల దుబ్బరాజు, సోమన్న మహిపాల్, చిగుళ్ల మల్లేశం, సోమన్న సుధాకర్, ఇంద్రసేన, బాలయ్య, ఎల్లం, గోపరి పెంటయ్య, కాస ఆంజనేయులు, ఎక్స్ ఉపసర్పంచ్ కిష్టయ్య, పాల్గొన్నారు.

బచ్చురాజ్‌పల్లిలో..:

మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన కొమ్ము ప్రవీణ్‌కు రూ.10,500లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులు ఎమ్మెల్యే రోహిత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు వినోద్ నాయక్, ఎంఎస్ఎస్ఓ నాయకులు శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుదం మల్లేశం, స్వామి, మల్లేశం, సుంచి స్వామి, యాదగిరి, సత్యం, రమేష్, నక్క మల్లేశం, పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఫంక్షన్ హాల్



నవతెలంగాణ-బెక్కాల్

మండల కేంద్రంలో మొట్టమొదటిసారిగా అన్ని రంగులతో చంద్రకళ ఫంక్షన్ హాల్ అందరికి అందుబాటులోకి వచ్చింది. మండలంలో ఫంక్షన్ హాల్ లేకపోవడంతో పక్క మండలాలు, ముస్తాబూర్, పొపన్నపేట్, వంటి మండలాలకు తరలివెళ్లి, ఫంక్షన్లను చేసుకునేవారు. ఇది గమనించిన సంగారెడ్డికి చెందిన కిషన్ రావు అనే వ్యాపారవేత్త తన వ్యవసాయికి క్షేత్రంలో, అందరికి అందుబాటులో ఉండే విధంగా తక్కువ ధరలకు అన్ని అంగులతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. విశాలమైన వ్యవసాయ క్షేత్రంలో నిర్మించి, పార్కింగ్ సౌకర్యం కల్పించి నిర్మాణాలు చేపట్టారు. మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినందుకు మండల ప్రజలు రాజకీయ నాయకులు వ్యాపారవేత్తలు అభినందించారు. బుకింగ్ కోసం కిషన్ రావు, మురళీధర రావులను సంప్రదించాలని చంద్రకళ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు తెలిపారు.

సంక్రాంతిని సంతోషంగా చేసుకోవాలి



నవతెలంగాణ-నార్సింగి : సంక్రాంతి పండుగను సురక్షితమైన, ఆహ్లాదకరమైన విధంగా చేసుకోవాలని ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ కోరారు. ఎస్ఐ అహ్మద్ మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పలు సూచనలు చేశారు. పతంగులు ఎగుర వేసేటప్పుడు సింథటిక్ మాంజాలు వాడకూడదన్నారు. దీని వల్ల పిల్లలకు, పక్షులకు, రోడ్ల పై వెళ్ళే ద్విచక్ర వాహన దారులకు గాయాలు అయ్యే ప్రమాదం ఉందని, ఈ మాంజాలపై ప్రభుత్వం నిషేధం విధించిందని తెలిపారు. సింథటిక్ మాంజాలు అమ్మే వారికి 3 సంవత్సరాలు జైలు శిక్ష లేదా పది వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. పిల్లలు పతంగులు ఎగుర వేస్తున్నప్పుడు పెద్దలు వారితో పాటు ఉండి జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పండగ టీపి గుర్తుగా ఉండిపోవాలని, విషాదంగా మిగిలి పోవద్దన్నారు. సంక్రాంతి శుభ సందర్భంగా పిల్లలకు, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందివ్వడానికి అందరూ తోడ్పాటు అందించాలని ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ అన్నారు.

నేడు అయ్యప్ప ఆభరణాల ఊరేగింపు



నవతెలంగాణ-సదాశివపేట : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం నుంచి కీర్తిశేషులు బిఎన్ నరసింహారావు గురుస్వామి ఆశీస్సులతో నేడు (మంగళవారం) నిర్వహిస్తున్న ఆభరణాల ఊరేగింపు కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భక్తులు పెద్దఎత్తున పాల్గొనాలని అయ్యప్ప సేవా సమితి పెద్దలు గోనె శంకర్ గురు స్వామి పిలుపునిచ్చారు. స్థానిక సంగ మేశ్వర మందిరం లో పూజారులు జి మోహనావు, బిఎన్ శంకర్రావు, నారాయణ రావుల నేతృత్వంలో ఆలయంలో ఆభరణాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి.. 108 రోజులు మాలధారావు స్వాముల ఆటాపాటలతో పురవీధుల మీదగా ఈ ఊరేగింపు ఉంటుందన్నారు. పాల్గొన్న భక్తులందరికి తీర్థ ప్రసాదాలతో పాటు అల్పార ప్రసాద వితరణ ఉంటుందన్నారు.

గాయపడిన గుర్తుతెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-రామచంద్రాపురం: తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని కొల్లూరు సర్వీసు రోడ్డుపై నడుచు కుంటూ వెళుతున్న ఒక గుర్తుతెలియని వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన అతన్ని గాంధీ ఆసుపత్రి తరలించగా.. చికిత్స పొందుతూ ఈనెల ఎనిమిదో తేదీన మృతి చెందాడు. కొల్లూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 6న రాత్రి కొల్లూరు రింగ్ రోడ్డును ఆనుకొని ఉన్న సర్వీస్ రోడ్డుపై ఓ గుర్తు తెలియని వ్యక్తి నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఆ సమయంలో అతన్ని గుర్తు వాహనం ఢీ కొట్టింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకుని తీవ్రగాయాలు పాలైన ఆ వ్యక్తిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 8న మృతి చెందాడు. మృతుని ఒంటిపై నలుపు, తెలుపు, ఆకుపచ్చ రంగు టీషర్ట్ ధరించి ఉన్నాడు. మృతుని కుడి చేతి భుజంపై ఓం అనే పచ్చబొట్టు ఉంది. మృతుని వివరాలు ఎవరికైనా తెలిస్తే.. కొల్లూరు పోలీసులను సంప్రదించాలని కోరారు. లేదా 8712663373, 8712663338 నెంబర్లను సంప్రదించాలన్నారు.

15 నుంచి ఆరాధనోత్సవాలు



నవతెలంగాణ-శివ్వంపేట : మండలంలోని గంగాయిపల్లి ఓం పాజిల్ నగర్ అప్పగారి ఆశ్రమంలో ఈ నెల 15 నుంచి 3 రోజుల పాటు 43వ సంవత్సర ఆరాధనోత్సవాలు నిర్వహించ నున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు నర్సిములు చిప్పి, నాయక్ చిప్పి తెలిపారు. 13న బుధవారం ఉదయం దర్గా పవిత్ర స్నానం, గందారాధన, గంధలేపనము, ఖవ్వాలి, 19న దీపారాధన, ఖవ్వాలి, పుష్పలంకరణ, 17న శుక్రవారం వేదాంత హారతి, ఖురాన్ పఠనం, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచినయోగి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్ : కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాల్లో యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి కలెక్టర్ రాహుల్ రాజ్ అందరికి యువజన వారోత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచిన యోగి అని అన్నారు. వివేకానందుడు ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడన్నారు. అతిచిన్న వయసులోనే రామకృష్ణ మఠాన్ని స్థాపించి నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

మెదక్ మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ -మెదక్ : మెదక్ జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో, భోగ భాగ్యాలతో తులతూగాల న్నారు. సంక్రాంతి పండగను ఆనందంగా నిర్వహించుకోవాలన్నారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటించా లని సూచించారు.

ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



మెదక్ జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజల జీవితాల్లో సంక్రాంతి సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.ప్రజలు సిరి సంపదలతో,భోగ భాగ్యాలతో తులతూగాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని, గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో భగవంతుడి అనుగ్రహంతో అభివృద్ధి పథంలో పయనిం చాలన్నారు.

ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



పండుగ పర్వదిన వేళ ప్రజలందరికి ప్రశాంతతను, ఆనందాన్నివిజయాన్ని అందించాలని కోరుకుంటూ మెదక్ జిల్లా పోలీస్ శాఖ తరుపున జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో పండగను జరుపుకోవాని కోరారు. ఎవరు కూడా ఇతరులకు హాని కలిగించకుండా పండగను చేసుకోవాలన్నారు.